# అంగరంగ వైభవంగా విమాన రథోత్సవం

## మార్మోగిన వీరభద్ర నామ స్మరణ





**రాత్రంతా యువకుల కేరింతలు, మహిళల కోలాటాలు**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**గుమ్మడిదల, మార్చి 26 సిరి న్యూస్**

వీరభద్ర నామస్మరణతో విమాన రథోత్సవం ముందుకు సాగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి (వీరన్న గూడెం) శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన విమాన రథోత్సవం బుధవారం తెల్లవారుజామున వీరభద్ర నామస్మరణతో, యువకుల కేరింతలు, మహిళల కోలాటం,బ్యాండ్ మేళాలు,సన్నాయి బృందాలరాగాలతోముందుకు సాగింది. మంగళవారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సాహ విగ్రహాలను తీసుకువచ్చి ఆలయం ముందు రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు అందమైన పూలతో అలంకరించిన విమాన రథోత్సవంలో అధిష్టించారు. రథోత్సవం ముందు యజ్ఞ హోమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తులు వారికి తోచిన విధంగా మొక్కులను సమర్పించుకున్నారు. భక్తుల జయహో వీంభద్ర నామస్మరణతో విమాన రథోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి శశిధర్, వతన్ దారులు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు రథోత్సవం భక్తులు ముందుకు లాగారు అనంతరం అక్కడి నుండి ఆలయంవద్దకు తీసుకువచ్చారు. ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా విమాన రథోత్సవం విజయవంతంగా ముగిసింది.

**జాతరకు బారులు తీసిన భక్తులు...**

బ్రహ్మోత్సవాలలో ముఖ్యఘట్టమైన విమాన రథోత్సవం ముగిసిన అనంతరం బుధవారం నాడు జాతర కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు క్యూ లైన్లను పాటిస్తూ ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా దర్శనాలు ముందుకు సాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వతన్ దారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

**భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం: చైర్మన్..**

ఈనెల 19 నుండి ప్రారంభోత్సవమైన బ్రహ్మోత్సవాలు భక్తుల సహసాకారాలతో విజయవంతంగా ముఖ్య ఘట్టాలు మూసాయని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. ముఖ్య ఘట్టాలైన అగ్నిగుండాలు, కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈసారి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయని తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలకుండా ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి




## అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి, మార్చి 26 ( సిరి న్యూస్)**

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతిబా పూలె మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. వెనుకబడిన తరగతులసంక్షేమ శాఖ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ , వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామనిఅదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు. మహా నీయుల జీవన మార్గం, త్యాగాలను నేటి తరం తెలుసుకునేలా ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. వివిధ సంఘాల సంఘాల ప్రతినిధులు సమావేశంలో తమ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలోడి డి సాంఘీక సంక్షేమశాఖ అధికారి ,అఖిలేష్ రెడ్డి ,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఈడి ఎస్సి కార్పోరేషన్ రామాచారి వివిధ సంఘు నాయకులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ డివిజన్‌ను చార్మినార్ జోన్‌లో కలపాలి

**నర్సాపూర్, మార్చి 26 : (సిరి న్యూస్)**



నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల (జోన్ -3) లో ఉండటంతో నర్సాపూర్ యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయి. సిరిసిల్ల జోన్ లో ఉండడం వలన అభివృద్ధి పరంగా వెనుకబడి పోతుందని డివిజన్ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ రెవెన్యూ డివిజన్‌ని చార్మినార్(జోన్ -6), మల్టి జోన్ -2 లో విలీనం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ని హైదరాబాదులో ఆమె నివాసంలోకలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉద్యోగ అవకాశాలపై తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు, దీనిపై ఎమ్మెల్యే సునీతా రెడ్డి సానుకూలంగా స్పందించి విధి విధానాలు తెలుసుకొని విలీన ప్రక్రియను ముందుకు పోవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో చౌటి నవీన్ , భారత్ రాం, అభిరామ్ ,నవదీప్, ఓంకార్,ఉదయ్ కిరణ్,దీపక్,సుజిత్ లు పాల్గొన్నారు.

# ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపిక

**పెద్ద శంకరంపేట, మార్చి 26 (సిరి న్యూస్)**



పెద్దశంకరంపేట మండల కేంద్రంలోని డాన్ బాస్కోపాఠశాలలో నవో దయకు ఇద్దరు విద్యార్థులు శ్రీశాంత్, శశిధర్‌లు ఎంపికయ్యారు. పాసైన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డాన్ బాస్కో స్కూల్ కరస్పాండెంట్ దీపా స్టీఫెన్, అనిల్, జిమ్మి, డాన్ బాస్కో స్కూల్ పేరెంట్స్ కమిటీ ప్రసిడెంట్ ఫణి కుమార్, వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, స్కూల్ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ చెక్కు అందజేత

**నర్సాపూర్, మార్చి 26 (సిరి న్యూస్)**



ఎనగండ్ల గ్రామానికి చెందిన లంబాడి సునీత హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆపరేషన్ కోసం మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.లక్షా 10వేల ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే సునీతారెడ్డిహైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్త , సత్యం గౌడ్ , శివ శంకర్ రావు, మహేందర్ రెడ్డి ,అజ్జు, రాంచంద్రా రెడ్డి పాల్గొన్నారు.